# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 09
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
సెప్టెంబర్ 17, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## మానుకోటలో.. వెలసిన అంజన్న

- బయటపడిన హనుమాన్ విగ్రహం
- చూసేందుకు తరలివస్తున్న జనం
- పూజలు చేస్తున్న మహిళలు

8లో..

# మళ్లీ రావయ్యా..

గణపతి నవరాత్రుల్లో ఘనంగా వినాయకుడు పూజలందుకొని సోమవారం, మంగళవారం నిమజ్జనాలతో నవరాత్రి ఉత్సవాలు సంపూర్ణంగా ముగిశాయి. బై బై గణేష అంటూ భక్తులు నిమజ్జనం చేయగా.. మళ్లీ వచ్చే ఏడాది మీ ముందుకు వస్తా అంటూ గణనాథుడు సెలవు తీసుకున్నాడు. తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథులకు భక్తులు వీడ్కోలు పలికి తమను చల్లగా చూడాలని చివరిసారి దర్శించుకున్నారు.
**– వరంగల్ వాయిస్, హనుమకొండ**





2లో..

## బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

- అత్యధికంగా 30లక్షల ఒకవేయికి వేలం
- పోటీపడి దక్కించుకున్న బీజేపీ నేత కొలను శంకర్ రెడ్డి



8లో..

## డబ్బులు చెల్లించేందుకు అనుమతినివ్వండి

మంత్రి పొంగులేటిని కోరిన జర్నలిస్ట్ లు



# తెలంగాణలో.. ప్రజాపాలన

- ఘనంగా ప్రజా పాలన దినోత్సవం
- హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం
- కలెక్టరేట్ లో జాతీయ జెండా ఆవిష్కరణ





తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడానికి ఆనాటి యావత్ సమాజం ఉద్యమించింది. అప్పటి అపూర్వ ఘట్టాలు జాతీ జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయి. తెలంగాణ సాయిధ పోరాటంలో ఓరుగల్లుది ఓ ప్రత్యేక చరిత్ర. పరకాల అమరధామం ఓ జలియన్ వాలా బాగ్ లాంటి ఘటన.. నిజాం సర్కార్ ఆగడాలను ఎదురొడ్డి ఇక్కడి ప్రజలు, కవులు, రచయితలు సాగించిన పోరాటం చాలా గొప్పనైనదని మంత్రి కొండా సురేఖ అన్నారు. నేటి ఈ సందర్భంగా ఆ ఉజ్జల ఘట్టాలను ఆనాటి యోధుల వెలకట్టలేని త్యాగాలను తలుచుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. (మిగతా 2, 8 పేజీలలో..)



## పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం

- మాది ఫామ్‌హౌజ్ పాలన కాదు : ప్రజాపాలనోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద నివాళి.. పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, సెప్టెంబర్ 17, 2024

# తెలంగాణలో ప్రజా పాలన

- ఘనంగా ప్రజా పాలన దినోత్సవం
- హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం
- కలెక్టరేట్ లో జాతీయ జెండా ఆవిష్కరణ

**(మొదటి పేజీ తరువాయి )** ఆదివాసీ యోధుడు కుమ్రం భీమ్, తన అమరత్వంతో చరిత్రను వెలిగించిన దొడ్డి కొమురయ్యలతో పాటు, నాటి పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహా రెడ్డి, వీర వనిత చాకలి ఐలమ్మ, ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, బద్దం ఎల్లారెడ్డి, వంటి ప్రజానేతల త్యాగాలను సగర్వంగా సర్మించుకుందామని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నింపిన సురవరం ప్రతాప రెడ్డి, ప్రజాకవి కాళోజి నారాయణరావు, మగ్దుం మొహియొద్దీన్, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, బండి యాదగిరి, షోయిబుల్లాఖాన్ వంటి సాహితీ మూర్తులకు ఘనగా నివాళులు అర్పించారు.

### రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి..

చరిత్రలో 1948 సెప్టెంబర్ 17కు ఓ విశిష్టత ఉందని మంద్రి కొండా సురేఖ తెలిపారు. తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 76 ఏళ్ల పూర్తి చేసుకొని 77వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్ం నేటి రోజును ప్రజాపాలన దినోత్సవం ప్రకటించిందని తెలిపారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందామని అన్నారు. ప్రజలందరి గుండెల్లో దేశభక్తి పెల్లుబికేలా ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి కొండా సురేఖ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

### జాతీయ జెండాను ఆవిష్కరించిన కొండా సురేఖ..

హనుమకొండ అదాలత్ కూడలిలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పూలను సమర్పించి అంజలి ఘటించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై కలెక్టరేట్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జాతీయ గీతాలాపన అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అదేవిధంగా రాష్ట్ర గీతమైన జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### అమరవీరులకు నివాళి..

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఖిలా వరంగల్ లోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పూలతో అంజలి ఘటించి నివాళులర్పించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, కార్పొరేటర్లు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పదేళ్ల కేసీఆర్ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజాపాలనకు నాంది పలికారన్నారు. కాబట్టి, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి కాంగ్రెస్ ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేసే ఏ కార్యక్రమమైన, పథకమైన పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొనే రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పాలనను ప్రజాపాలనగా ప్రజలు గుర్తించారని అన్నారు. కాబట్టి, ఈ సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

### వరంగల్ లో మంత్రి పొంగులేటి

వరంగల్ ఓ సిటీ ఎదురుగా గల ఐడీఓసీ మైదానంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి మంత్రి పొంగులేటి ప్రసంగించారు. ఈ వేడుకల్లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కే ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి,డిసిపి రవీందర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ, పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.













## అట్టహాసంగా ప్రజాపాలన దినోత్సవం

### మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**వరగల్ వాయిస్, ములుగు :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరీష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జి సంపత్ రావు, ఆర్డీఓ సత్యాపాల్ రెడ్డి, పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎన్ఎం జంక్షన్ లో అభివృద్ధి పనులు

### ప్రారంభించిన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ బస్టాండ్ సమీపంలో గల ఎస్ఎన్ఎం జంక్షన్ వద్ద బల్దియా స్మార్ట్ సిటీ నిధులు రూ.60 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన జంక్షన్ అభివృద్ధి పనులను రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత, ఉమా దామోదర్ యాదవ్, ఓని స్వర్ణలత, భాస్కర్, ప్రవీణ్, ముష్కమల్ల అరుణ, సుధాకర్, గుండు చందన పూర్ణ చందర్, పోశాల పద్మ స్వామి గౌడ్, భోగి సువర్ణ సురేష్ తో పాటు బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ శ్రీనివాస్, డీఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

- అత్యధికంగా 30లక్షల ఒకవేయికి వేలం
- పోటీపడి దక్కించుకున్న బీజేపీ నేత కొలను శంకర్ రెడ్డి
- లడ్డూను ప్రధాని మోడీకి అంకితమిస్తున్నట్లు ప్రకటన




**వరంగల్ వాయిస్(హైదరాబాద్):**బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు ధర పలికింది. గతేడాది 27 లక్షలకు లడ్డూ వేలంలో అమ్ముడుపోయింది. ఈసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు.. బాలాపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదో సారి. ఈ లడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు.





## ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం సందర్భంగా పట్టణ కేంద్రంలోని స్థానిక పెద్ద చెరువులో ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ప్రతినిధులు సోమ హరిప్రసాద్, నిమ్మల శేఖర్, గజ్జల వినోద్ రెడ్డి, గజ్జల రజితలు సంయుక్తంగా మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం జరిగిందని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం కార్యక్రమాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తుల, స్థానిక కాలనీ ప్రజల మన్నెలను పొందడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని పేర్కొంటూ ఈ నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు జాటోతు సాయికృష్ణ, రేవూరి శ్రీనివాస్, తుంగూరి నాగేష్, గుమ్మడవెల్లి శ్రీను, హరి మోహన చారి, నిమ్మల యాకన్న, సంధ్య, శ్రావణి, భూలక్ష్మి, కొమరమ్మ, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతికి కలశాలతో స్నానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ నగరంలోని రంగసాయిపేట రుద్రమ నగర్ లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల సందర్భంగా సోమవారం చివరి రోజున ఉద్వాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గణపతికి కలశాలలో నీళ్లు ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మహిళలు స్నానం చేయించారు. అనంతరం స్వామి వారి ఊరేగింపు డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ ఆడ, మగ, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా నృత్యాలు చేస్తూ కొనసాగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. 41వ డివిజన్ లో నిమజ్జనానికి గణపతి స్వామిని నెత్తిపై ధరించి చెరువు వద్దకు చిన్నారులు తీసుకెళ్లారు.

## నాగేంద్రస్వామిని దర్శించుకున్న చల్లా దంపతులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ శంభునిపేటలోని శ్రీ నాగేంద్ర స్వామి వారిని మంగళవారం ఉదయం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు చల్లా దంపతులకు తీర్థ ప్రసాదాలు అందచేసి ఆశీర్వచనం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు లింకేజ్ రుణాలు



**వరంగల్ వాయిస్, ములుగు :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం ములుగు కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గట్టమ్మ జిల్లా మహిళా సమాఖ్య ములుగు జిల్లా ఆధ్వర్యంలోని 57 స్వయం సహాయక సంఘాలకు రూ.5 కోట్ల బ్యాంకు లింకేజ్ రుణాలు మంత్రి సీతక్క చేతుల మీదుగా అందించారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి

### విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం, పోచమ్మ కుంట మోడల్ గ్రేవీ యార్డ్, గ్రేటర్ వరంగల్ పరిధిలోని పార్కు స్థలాల ఆక్రమణ, రీజినల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణ, నాలాల ఆక్రమణలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, వాటి పురోగతి, నిధుల కేటాయింపు, డంపింగ్ యార్డ్, కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు, ఓ ఆర్ ఆర్ పనులు, కాజీపేట ఆర్ఓబి, తదితర అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, మున్సిపల్, సాగునీటి పారుదల, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులతో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండో పెద్ద నగరమైన వరంగల్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, అందుకే తనను ఈ జిల్లాకు ఇన్చార్జిగా బాధ్యతలను అప్పగించారని అన్నారు. అందుకే వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం తో పాటు వరంగల్ నగరాభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించినట్లు పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముప్పు నుండి ప్రజలను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాపాడినందుకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పాత్రికేయులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, తప్పకుండా ఇంటి స్థలాలను అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పాత్రికేయుల ఇంటి స్థలాల విషయంలో కాలయాపన చేసిందని పేర్కొన్నారు. అలా కాకుండా అర్హులైన వారి జాబితాను ఆయా కమిటీలు అందిస్తే ఇంటి స్థలాలను కేటాయించేందుకు ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందన్నారు. ఇంటి స్థలాల విషయంలో ఆయా యూనియన్లు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో ఒకసారి సమావేశమై చర్చించాలన్నారు. ఇటీవలనే హైదరాబాదులో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించినట్లు పేర్కొన్నారు. నాలాలపై ఎలాంటి నిర్మాణాలు ఉన్న ఉపేక్షించవద్దని, ఎంతటి వారు ఉన్న వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాక్షేత్రం ప్రారంభోత్సవం కోసం వచ్చే నెల 2న ముఖ్యమంత్రి పర్యటన ఉండనుందని పేర్కొన్నారు. వరంగల్ విమానాశ్రయం సంబంధించిన వివిధ అంశాలపై ఆర్ అండ్ బీ మంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నగరాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు. ఇంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు డంపింగ్ యార్డ్ సమస్య ప్రస్తావనకు వచ్చిందని ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం జరగాలని అన్నారు. ఆయా జిల్లాలకు సంబంధించిన, గ్రేటర్ వరంగల్ సంబంధించిన వివిధ అంశాలను గురించి కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్, కుడా అధికారులు పాల్గొన్నారు.



## సలాం పోలీస్ అన్న..

**వరంగల్ వాయిస్, కాజీపేట :** పోలీస్ అమరవీరుల జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న యువతి వాహనం ముందుకు కదులుతున్న సమయంలో ఒక్కసారిగా స్పృహ కోల్పోయి క్రింద పడే క్రమంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న కాజీపేట ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది గమనించి సదరు యువతిని రక్షించి ఆమెకు ప్రథమ చికిత్స అందించారు. తనకు తెలియకుండా వాహనం నడుపుతున్న సమయంలో స్పృహ తప్పి క్రింద పడిపోతున్న తన భార్యను తక్షణమే స్పందించి కాపాడిన పోలీస్ అన్నలకు సదరు యువతి, ఆమె భర్త సలాం చేశారు.

## శివనగర్‌లో జాతీయ పతాకావిష్కరణ



**వరంగల్ వాయిస్, శివనగర్ :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల శివనగర్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గందె శ్రావణ్ కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమార్ అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, దేవరాజ్, నరేందర్, అంజయ్య, కవిత, సుజాత, జోత్స్న, కిరణ్ మై, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 41వ డివిజన్ ఖమ్మం ప్రధాన రహదారి నాగేంద్ర నగర్ లో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా విశ్వకర్మ భగవాన్ పుట్టినరోజు సందర్భంగా ఇక్కడ విశ్వకర్మలంతా పూజ నిర్వహించడం జరుగుతుంది. విశ్వ మానవాళి సుఖశాంతుల కోసం విశ్వకర్మ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. అనంతరం వేలాది మందికి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పోలోజు భాస్కరాచారి, శ్రీ విశ్వకర్మ యజ్ఞ కమిటీ గౌరవ అధ్యక్షులు నామోజు జగన్నాథ చారి, అధ్యక్షులు నామోజు కనకాచారి, కార్య నిర్వహణ అధ్యక్షులు కాసోజు వెంకటాచారి, ఉపాధ్యక్షులు చెల్లోజు రవి చారి, ప్రధాన కార్యదర్శి రాచమల్ల రామ్మూర్తి, సహాయ కార్యదర్శి కొండపర్తి వెంకటేశ్వర్లు, కోశాధికారి వెలుసోజు మురళి చారి, సహాయ కోశాధికారి శ్రీరామోజు రమేష్ చారి, ముఖ్య సలహాదారులు జూపాక నరేందర్, పొనుగోటి మనోహర్ చారి తో పాటు కార్యవర్గ సభ్యులు నంచర్ల వీరస్వామి, మహారాజు రాజు, అసం బ్రహ్మం, సాంబమూర్తి, ఆకోజు వీరస్వామి, ఎల్లా చారి, నంచర్ల ఈశ్వర్, కసుపాద శ్రీనివాస్, బాణాల రుకేందర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
మంగళవారం 17, సెప్టెంబర్ 2024
www.warangalvoice.net

# తెలంగాణ విమోచన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌దే



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ కాశిబుగ్గ చౌరస్తా నాలుగు సింహాల జెండా వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ భారతదేశానికి ఆగస్టు 15, 1947లో స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణకు మాత్రం నిజాం నిరంకుశ పాలకుల నుంచి సెప్టెంబర్ 17, 1948లో విముక్తి కలిగిన విషయాన్ని మరువకూడదన్నారు. చాకలి ఐలమ్మ, కాళోజీ నారాయణరావు, శోయబుల్లా ఖాన్ వంటి అనేక సాయుధ పోరాట యోధులు, కవులు, సాహితీ వేత్తల పోరాట ఫలితంగా తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిందన్నారు. నాటి భారత హోం మంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలకులపై జరిపిన తిరుగుబాటు చర్యకు నిజాం ప్రభుత్వం తలవంచి తోకముడిచారన్నారు. తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిన సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకోకపోవడం శోచనీయమన్నారు. మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలో వచ్చి పదేళ్లు పరిపాలన సాగించినప్పటికీ మజ్లీస్ పార్టీకి తలొగ్గి తెలంగాణ విమోచన దినోత్సవం జరపలేదన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో ప్రయాణిస్తుందన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సన్మానించారు. అనంతరం నర్సంపేట రోడ్డు వెంకట్రామ జంక్షన్ వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్ధోజు శ్రీనివాస్, మెరుగు ప్రకాష్, నాగవెల్లి సునీల్, పెరుమాళ్ల లక్ష్మణ్, గుర్రం సత్యనారాయణ, సొల్లేటి రాఘవాచారి, బొడ్డు రాకేష్, మార్టిన్ లూథర్, గడల కుమార్, ముచ్చర్ల ప్రభాకర్, కడారి రవీందర్, కందుకూరి శ్రీనివాస్, అల్లి అజయ్, చింతం రాజు, బ్రహ్మచారి, కోట సతీష్, సిరిమల్లె తిలక్, కామకోని రఘుపతి, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటుదాం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం భారత ప్రభుత్వంలో విలీనమైన రోజున రాష్ట్రంలో ప్రజా పాలన మొదలైందని, అందుకే సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు తీసుకువెళు తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వరాష్ట్రం ఏర్పడిన పదేండ్ల తర్వాత జయ జయహే తెలంగాణ జయకేతనమంటూ అధికారిక గీతంతో తెలంగాణ తల్లిని సమున్నతంగా గౌరవించుకోవడం గర్వకారణమని, ప్రజాస్వామిక స్ఫూర్తిని ప్రజాప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు.

# బల్దియా ప్రధాన కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవం (సెప్టెంబర్ 17) ను పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, అరుణ, విక్టర్, అదనపు కమిషనర్ సీహెచ్ రాజేందర్ రెడ్డి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రు నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ చంద్రు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన 48 గంటల్లోనే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి 10 లక్షల పెంపు రెండింటిని అమలు చేశామని తెలిపారు. 163 కొత్త చికిత్సలను రాజీవ్ ఆరోగ్యశ్రీలో చేర్చామని, గృహ జ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500 రూపాయలకు వంటగ్యాస్ ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లను దసరా నుంచి నియోజకవర్గానికి 3500 ఇవ్వనున్నామని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, జిల్లా అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిట్స్ అస్మాక పాఠశాలలో..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలోని బిట్స్ అస్మాక ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 1947 ఆగస్టు 15 భారతదేశానికి స్వతంత్రం వచ్చింది. కానీ, హైదరాబాదు సంస్థానం నిజాం కబంధ హస్తాలలో చిక్కుకుంది. ఆనాటి భారత హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానంలోని ప్రజల స్వాతంత్ర్యం కోసం 1948 సెప్టెంబర్ 13న భారతసైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన జరిగింది. ఈ విధంగా నిజాం కబంధ హస్తాల నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి చెందిన ఈ రోజును తెలంగాణ విమోచన దినం లేదా విలీన దినంగా జరుపుకునే వాళ్లమని తెలిపారు. నేటి ప్రభుత్వం ఈరోజును ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ ర్యాలీ



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా ప్రకటించగా నేడు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శిల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. రాయపర్తి గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక పాలన అదికారి రంజిత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వచ్ఛతాహి సేవ 2024 ప్రారంభ కార్యక్రమంలో భాగంగా గ్రామ కార్యదర్శి ప్రవంతి గ్రామ ప్రజలతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు .అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు .క్రీడా ప్రాంగణంలో అమ్మ పేరుతో మొక్కలు నాటారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛ తెలంగాణ సాకారం అవుతుందని స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ఈనెల 17 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పర్నేం శ్రీలత మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కడారి సమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఏరుకొండ యుగంధర్, గ్రామ ప్రజలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని వైద్యాధికారిణి డాక్టర్ స్వాతి జెండా ఎగరవేశారు. సిబ్బంది రాజ్ కుమార్, ఎలిజిబెత్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు

# ప్రజా పాలన.. ఇది ప్రజల పాలన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణ కేంద్రంలోని డీసీసీ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ భూక్యా మురళి నాయక్, జిల్లా డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కలిగిన రోజును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడం చాలా హర్షదాయకమన్నారు. ఎందరో ఉద్యమకారులు ప్రాణాలు ఎదురొడ్డి నైజాం రాజులను ఎదిరించినా పోరాటాల ఉద్యమ ఫలితమే నేటి ప్రజాపాలన దినోత్సవం అని తెలిపారు. అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు, అధికార ప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేడు పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పుల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ దేశానికి తెలంగాణ రాష్ట్రానికి రాజీవ్ గాంధీ ఏమీ సేవ చేశాడో తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టవలసిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్నిపెట్టి తెలంగాణ తల్లిని అవమానపర్చిన రేవంత్ రెడ్డి తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచనోద్యమ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

### బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హంటర్ రోడ్డు :** బీజేపీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాం రెడ్డి ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి హాజరై అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విమోచనద్యమం పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డా పేసరు విజయ్ చందర్ రెడ్డి, గుజ్జా సత్యనారయణ రావు, డా పగడాల కాళిప్రసాద్, పులి సర్రోత్తాం రెడ్డి, జిల్లా నాయకులు కొలను సంతోష్ రెడ్డి, దేశినీ సదానందం గౌడ్, డి. అమర్నాథ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, జువ్వాడి నరసింహ రావు, ఆకుల శ్రీకాంత్, నార్మెట్ట శ్రీనివాస్ రావు, చిర్ర నర్సింగ్ గౌడ్, చందుపట్ల రాజరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సంగ్ర మధు, జన్ను మధు, వీసం రమణ రెడ్డి, కాయత రాజ్ కుమార్, అరణ్య రెడ్డి, కళ్యాణ్, ప్రసాద్, సంపత్ రెడ్డి, నవీన్, రమేష్, రమేష్, బండి సదానందం, రాజ్ కుమార్, అభిషేక్, అనిల్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భాషా నిలయంలో పతాకావిష్కరణ..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాదు సంస్థానం విమోచన పొందిన రోజును పురస్కరించుకొని హనుమకొండలోని శ్రీ రాజరాజ నరేంద్రాంధ్ర భాషా నిలయంలో మంగళవారం ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ్ సహ సంఘచాలక్ పెద్దిరెడ్డి మల్లారెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాల తరబడి నైజాం రాజ్యంలో హిందువులు చేసిన పోరాటాలు, బలిదానాలు, రక్తతర్పణాలతో నిరంతర సంఘర్షణ కారణంగా నైజాం పాలన నుండి విముక్తి లభించిందన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకున్న సైనిక చర్యతో తెలంగాణకు స్వాతంత్రం లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో భాషా నిలయం గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ చిలకమారి సంజీవ, కార్యవర్గ సభ్యులు, ప్రముఖ అడ్వకేట్ లెక్కల జలంధర్ రెడ్డి, డాక్టర్ కోదాటి సుధాకర్ రావు, ప్రొఫెసర్ గద్దె రమేష్, ప్రొఫెసర్ ఉదయ్ కుమార్, పింగిలి ప్రవీణ్ కుమార్, సముద్రాల కాంతారావు, ఆముదాల దాత మహర్షి, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సెప్టెంబర్ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనాగాల వెంకట్రాం రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, వేముల శ్రీనివాస్, విజయ శ్రీ రజాలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్లు ఏ.నాగరాజు, సుంచు చంద్రయ్య, రావుల సదానందం, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకులు, బాబా భాయ్, సయ్యద్ రజాలి, తౌటం రవీందర్, బొజ్జ సమ్మయ్య యాదవ్, కరాబు రాజేశ్వర్ రావు, బండారి జనార్ధన్ గౌడ్, రహీమున్నిస్సా బేగం, సుగుణాకర్ రెడ్డి, సిరిల్ లారెన్స్, తాళ్ళపల్లి సుధాకర్, మొహమ్మద్ జాఫర్, సత్తు రమేష్, బి. శ్రీధర్ యాదవ్, షేక్ అజ్గర్ పాల్గొన్నారు.

## జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జానపద గిరిజన విజ్ఞాన పీఠం వరంగల్ ప్రాంగణంలో పీఠాధిపతి ఆచార్య భూక్య బాబురావు జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా పీఠం సిబ్బందితో పాటు పరిశోధకులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకం.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. హనుమకొండలోని గిరిజన భావన్ లో సీపీఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ నైజాం రాచరిక ప్రభుత్వం రద్దు కావాలి, దున్నేవానికి భూమి ఇవ్వాలి, రైతాంగానికి భూమి హక్కులు ఇవ్వాలి, వెట్టిచాకిరీ రద్దు కావాలి, మాతృభాషలోనే విద్యాబోధన జరగాలనే ప్రధాన డిమాండ్లతో ఈ పోరాటం జరిగింది. వీరవనిత ఐలమ్మ వర్ధంతి రోజయిన సెప్టెంబర్ 10 నుంచి నిజాం సంస్థానం ఇండియాలో విలీనం జరిగిన సెప్టెంబర్ 17 వరకూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరపాలన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపును జయప్రదం చేసిన ప్రజలు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ మహత్తర పోరాటాన్ని కొంతమంది దుష్ట శక్తులు హిందూ, ముస్లింల వ్యతిరేక పోరాటంగా చితీకరిస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న ముస్లిం రాజు అయినా నిజాం కింద భూస్వాములు, జాగీర్దార్లయినా విస్నూర్ రాంచందర్ రెడ్డి లాంటి అనేక మంది ప్రజలపైన జరిపిన ఆకృత్యాలు అంత ఇంత కావన్నారు. ప్రజల పై పన్నుల పేరుతొ దోపిడీ చేసి మహిళలను చెరిచారు. ఈ సభకు ముందు ఏకశిలా పార్క్ వద్ద ఉన్న సాయుధ పోరాట యోధుడు రను నాయక్ విగ్రహానికి తమ్మినేని జిల్లా నాయకత్వంతో కలిసి పూలమాల వేశారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, గొడుగు వెంకట్, డి.తిరుపతి, జి.రాములు, కాడబోయిన లింగయ్య, లచ్చుల్ దీప జిల్లా నాయకులు టి.ఉప్పలయ్య, వాంకుడోతు వీరన్న, మంద సంపత్, డ్.భాను నాయక్, నోముల కిషోర్, కంచర్ల కుమారస్వామి, వల్లెపు రాజు, రమేష్, కుక్కమూడి రవీందర్, అశోక్, రజిత, రాఘవులు, పర్వతాలు, స్వరూప, ఓరుగంటి సాంబయ్య, జె .రమేష్, డ్.రాజేందర్, పద్మ, శ్రీకాంత్, కరుణాకర్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17పై బీజేపీవి దొంగ మాటలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా శివనగర్ లోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచారికి విముక్తి కోసం జరిగిన వీరోచిత పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ. లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర మహాసభ ఏర్పడి విరోచిత పోరాటాలు చేస్తూ 10లక్షల ఎకరాల భూముల్ని ప్రజలకు పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంతటి ఘన పోరాటం ఎక్కడా జరగలేదని, ఇంత పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బీజేపీ దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. గన్నవరం రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు బుస రవీందర్, వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, ఖిలా వరంగల్ మండల కార్యదర్శి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ శరత్, మహ్మద్ యాకుబ్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దామర కృష్ణ, ఖిలా వరంగల్ మండల సహాయ కార్యదర్శి ఓర్స్ రాజు, జాన్ పాల్, సీపీఐ నాయకులు మహమ్మద్ ఖాసిం, జన్ను రాజు, కరుణాకర్, కిరణ్, ప్రశాంత్, శంషోద్దీన్, శ్రీను, రమేష్, వేల్పుల బాబు, బిరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే నివారణ సాధ్యం




**వరంగల్ వాయిస్, కాటారం :** అవగాహనతోనే వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్ఐవీ, ఎయిడ్స్ పట్ల కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవీ నిర్వచనం, వ్యాధుల సంక్రమణ, వ్యాప్తి నివారణ మార్గాలు, అవకాశవాద రోగాల సంక్రమణ, నిరోధానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, వివక్ష నిర్మూలన చట్టం వివరణ, ఏ ఆర్ టీ మందులు తదితర అంశాలపై మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సమీకృత సలహా పరీక్ష కేంద్రం కౌన్సిలర్ గాదె రమేష్ కూలంకషంగా అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎయిడ్స్ పై నిర్వహించిన ఉపన్యాస పోటీలో ఉత్తమ విజేత కావ్యకు బహుమతిని అందజేశారు. అంతకు ముందు మేడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడిపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, డెంగీ, చికెన్ గున్యా లాంటి వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వివరించారు. డ్రై డే నిర్వహించారు. జ్వరాల సర్వే, రక్త నమూనాలను సేకరించారు. ఉచిత ఆరోగ్య శిబిరంలో ప్రజలకు మందులు అందజేశారు. పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్ఎం కుమ్మరి రజిత, ఆశ కార్యకర్త కొండ గొర్ల లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాకేష్, అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సృజన, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యుడిగా సామల శ్రీనివాస్




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర టీయూడబ్ల్యూజే ఐజేయూ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరహత్ అలీ, రామ్ నారాయణలు కలిసి తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యుడిగా సామల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్లు భూపాలపల్లి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ తెలిపారు. గతంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా సేవలందిస్తున్నందుకు గుర్తించి రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే ఐజేయూ యూనియన్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల హెల్త్ సమస్యలపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారికి సేవలు చేసే విధంగా ఈ హెల్త్ కమిటీ పనిచేస్తుందని అధ్యక్ష, కార్యదర్శులు విరహత్ అలీ, రామ్ నారాయణ తెలిపారు. తన ఎన్నిక సహకరించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల క్యాతం సతీష్ కుమార్, శామంతుల శ్యామ్ కుమార్ కు, భూపాలపల్లి జిల్లా శాఖకు సామల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంజీఎం ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు

## మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ

## డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రిలో రూ. 41 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ కౌంట్ మెషిన్ ను రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు ఆసుపత్రిలోని పలు విభాగాలైన అవుట్ పేషంట్, ఆరోగ్యశ్రీ వార్డు, క్యాజువాలిటీ విభాగాలకు సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడి అందిస్తున్న వైద్యం పట్ల ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. వంటశాలను సందర్శించి రోగుల కోసం తయారు చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఎస్ డీపీ మెషీన్ ఏర్పాటు వల్ల ప్రాణాంతకరమైన డెంగీ వ్యాధి వల్ల రక్తంలో ప్లేట్లెట్ల చికిత్స కోసం సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. సింగిల్ డోనర్ ప్లేట్లెట్ సేకరించేందుకు ప్రైవేట్ ఆసుపత్రిలో రూ.12 వేలు పే చేయాల్సి ఉంటుందని కానీ, ఎంజీఎం ఆసుపత్రిలో ఉచితంగా ఈ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలో గల పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిలో 14 పడకలకు అప్గ్రేడ్ చేసి పీఎంఎస్ఎస్ వైలో ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్ ను మంత్రులు పొంగిలేటి, కొండా సురేఖ ప్రారంభించారు. అదనంగా 10 డయాలసిస్ పడకల యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ మెడికల్ కళాశాలలో రూ.3 కోట్ల 45 లక్షల వ్యయంతో నిర్మించే అంతర్గత రోడ్ల పనులను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో పిల్లల తల్లిదండ్రులతో కల్పిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజి వాకాడే, కార్పోరేటర్ వేముల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, ఎంజీఎం సూపరింటెండెంట్ మురళి, ఆర్ఎంఓలు మురళి, శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే లక్ష్యం

## డా. లక్ష్మీప్రసాద్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** లైఫ్ లైన్ హాస్పిటల్ చైర్మన్, ప్రముఖ న్యూరో సర్జన్, రాష్ట్రస్థాయి ఆదర్శ వైద్యుడు అవార్డు గ్రహీత డాక్టర్ నాగపురపు లక్ష్మీప్రసాద్ 60వ జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి పెండ్యాల సమీపంలోని ఎల్వీ రిసార్ట్స్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుడా పూర్వ చైర్మన్, మాస్టర్జీ విద్యా సంస్థల చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజులు హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ నళిని చౌదర్, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత, శరత్ చంద్ర, బైరి నరేష్, శ్రీనివాస్ రావు, దయాకర్ రెడ్డి, అడ్వకేట్ ఆనంద్, అంజయ్య, శ్రావణ్ కుమార్, సత్యనారాయణ, అబ్రార్, కుమార్ లు హాజరై ఘనంగా శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగపురపు లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఒక వేదికను ఏర్పాటు చేసుకొని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తానని తెలిపారు. కేఎంసీకి ఎంతో రుణపడి ఉన్నానని, తాను న్యూరో సర్జన్ కావడానికి అప్పటి ప్రొఫెసర్ మురళీధర్ ఆద్యమని ఎల్పీ చెప్పారు. ఇంకా, చిన్ననాటి జ్ఞాపకాలను, ప్రొఫెషన్ లో రాణించడానికి సహకరించిన వారి గురించి ఎల్పీ నెమరువేసుకున్నారు. తన జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన వారందరికి ఎల్పీ ధన్యవాదాలు తెలిపారు.



# సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

## సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చంద్రన్న



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భూమి, భుక్తి , ప్రజల విముక్తి కోసం విరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని, బీజేపీ, పాలకవర్గ పార్టీలు తెలంగాణ సాయుధ రైతంగ పోరాట చరిత్రను మసి పూసి మారేడుకాయ చేయాలని కుట్రలు చేస్తున్నారని, చరిత్రను వక్రీకరిస్తే చరిత్ర హీనులుగా మారుతారని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చంద్రన్న అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని శివనగర్ గోడౌన్ లో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చరిత్రలో 1948 సెప్టెంబర్ 17 వీలినం కాదు, విమోచన కాదు, ముమ్మాటికి విద్రోహ దినమేనంటూ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అధ్యక్షతన "నిరసన సదస్సు" జరిగింది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులను స్మరిస్తూ వారికి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం చంద్రన్న మాట్లాడుతూ 1946 నుంచి 51 వరకు తెలంగాణ ప్రాంతంలో సాగిన సాయుధ రైతంగా పోరాటం మరో ఇండియన్ ఎనాన్ గా మారే అవకాశం ఉన్నదని భావించి దేశంలోని నెహ్రూ -పటేల్ సైన్యాలు కుట్రపూరితంగా అణచివేతకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు నైజం ప్రభుత్వానికి తొత్తులుగా మారిన రజాకార్ మూకలు, దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారీల దోపిడీ పీడన అణిచివేతలకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, అట్టడుగు వర్గాలు కుల, మతాలకతీతంగా కొనసాగించిన మహోన్నత పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని గుర్తు చేశారు. ప్రజలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో భూస్వాముల వద్ద నుంచి 10 లక్షల ఎకరాల భూములు పోరాడి సాధించుకున్నారని, 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసుకున్నారని, కౌలు రైతులకు భూమిపై హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. సెప్టెంబర్ 17 విమోచనం కాదు, విలీనం కాదు, ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని అన్నారు. ప్రజలంతా తెలంగాణ పోరాట వీరుల స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం సదానందం ప్రసంగించగా, వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్, జిల్లా నాయకులు అర్షం అశోక్, మైదాం పాణి, పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహ రావు, సబిరికాని మోహన్, ఆర్షం సుధాకర్, బోల్ల రమేష్, ఎస్.అంకుష్, దార లింగన్న, ఎల్లయ్య, వెంకట స్వామి, చంటి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎంలో విద్యార్థుల తరలింపు

## మండిపడుతున్న విద్యార్థి సంఘాలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు కస్తూర్బా గాంధీ విద్యాలయ విద్యార్థినులను డీసీఎం వ్యాన్ లో పరిమితికి మించి తరలించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పట్టణంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు పాఠశాల విద్యార్థినులను డీసీఎం వ్యాన్ లో పశువులను తరలించినట్లు తరలించడం విమర్శలకు దారి తీసింది. డీసీఎం వ్యాన్ లో వందల మంది విద్యార్థినులను కుక్కి తరలించడంతో వారికి ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జిల్లా అధికారుల సమక్షంలో డీసీఎం వ్యాన్ లో విద్యార్థినిలను తరలించడం దుర్మార్గమని విద్యార్థి సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం ఏ కార్యక్రమం నిర్వహించినా విద్యార్థులను పరిమితికి మించి వాహనాల్లో తరలిస్తుంటే జిల్లా రవాణా శాఖ అధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు బస్సులు కేటాయించక పోవడంతో ప్రతిసారి ప్రమాదమని తెలిసినా డీసీఎంలను ఆశ్రయించక తప్పడం లేదని ఉపాధ్యాయులు వాపోయారు. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని తరలించడం, నిబంధనలను ఉల్లంఘించిన వాహన యజమానిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలించి ప్రమాదాలకు కారకులవుతూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రవాణా శాఖ, పోలీస్ శాఖ అధికారులు చర్యలు చేపట్టకుండా మొక్కుబడి చర్యలకే పరిమితమవుతున్నారు. ఇప్పటికైనా ఉన్న అధికారులు స్పందించి విద్యార్థులను తరలించిన వాహనాలను సీజ్ చేసి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని విద్యార్థి సంఘాల నేతలు కోరుతున్నారు.

# అమరవీరుల త్యాగం మరువలేనిది

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో అమరవీరుల త్యాగం మరువలేనిదని వారందించిన స్ఫూర్తితో వారి ఆశయమైన సమసమాజ నిర్మాణం కోసం నేటి తరం పోరాడాలని సీపీఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. మంగళవారం కొత్తవాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ 1947 ఆగస్టు 15 దేశానికి స్వాతంత్రం వచ్చిన హైదరాబాదు రాష్ట్రానికి రాలేదన్నారు. హైదరాబాద్ సంస్థానంలో రాచరిక నియంతృత్వ పాలనకు, వెట్టి చాకిరికి, దొరల, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కడివెండిలో దొడ్డి కొమరయ్య తొలి అమరుడైనారని తెలిపారు. సామాన్యులే సాయుధులై సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేలకు పైగా అమరులైనారని, ప్రపంచ చరిత్రలో ఈ పోరాటం సువర్ణాక్షలతో లిఖించ తగినదన్నారు. అశేష త్యాగాల ఫలితంగా నిజాం రాచరిక రాక్షస పాలనకు గోరీ కట్టబడిందని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత్ యూనియన్ లో విలీనమైందన్నారు. నేటికీ 76 ఏళ్ళు గడిచిన, స్వయం పాలన వచ్చిన సామాన్యుల బతుకులు దుర్భరంగానే ఉన్నాయన్నారు. దోపిడీ రూపాలు మారాయి కానీ, దోపిడి వ్యవస్థ కొనసాగుతున్నదన్నారు ఆర్థిక అంతరాలు అంతు లేకుండా పెరుగుతున్నాయని, నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలంటాయని, నిరుద్యోగం అవినీతి విలయ తాండవ మాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరులందించిన స్ఫూర్తితో ప్రజలెదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చైతన్యంతో సంఘటితంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కానుగంటి మోహన్ రావు, ఆడెపు దేవేందర్, రమేష్, బాసబత్తిని శంకరయ్య, మాదాసి కరుణాకర్, లకుం హరీష్, హఫీజ్, బైరిపాక స్వామిరాజ్ పాల్గొన్నారు.

# గెస్ట్‌గా రానున్న మహేశ్‌బాబు ?





'దేవర' ప్రీ రిలీజ్ ఈవెంట్‌పై వార్తలు దుమారం రేపుతున్నాయి. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నటుడు మహేశ్ వస్తున్నారన్న ప్రచాంరం జోరందుకుంది. ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, మలయాళం, తమిళం భాషలలో సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'అరవింద సమేత వీర రాఘవ' వంటి బ్లాక్ బస్టర్ తరువాత ఎన్టీఆర్ సోలోగా వస్తుండటంతో ఈ మూవీపై ఇటు టాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి ఓవర్సీస్‌లో బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా 5 లక్షలకు పైగా టికెట్స్ బుక్ అయినట్లు మేకర్స్ ప్రకటించారు. మరోవైపు రీసెంట్‌గా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ భారీ ఎత్తున్న ప్లాలాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు టాలీవుడ్ నుంచి సూపర్ స్టార్ మహేశ్ బాబుని పిలవాలని దేవర టీం ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే భరత్ అనే నేను ఈవెంట్‌కు ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్‌గా వచ్చి సందడి చేశాడు. దీంతో అప్పటినుంచి మహేశ్` తారక్‌ల మధ్య బాండిరగ్ మరింత ఎక్కువ అయ్యింది. అయితే ఈ ఈవెంట్‌కు మాత్రం మహేశ్ వస్తే అభిమానులకు ఆనందానికి హద్దు లేకుండా పోతుందని చెప్పవచ్చు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. సైఫ్ అలిఖాన్ విలన్ రోల్‌లో నటిస్తున్నాడు. ప్రకాశ్ రాజ్, శ్రీకాంత్, గెటప్ శ్రీను తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## పట్టాలెక్కనున్న 'ధూమ్ 4'

### కీలక పాత్రలో కనిపించనున్న సూర్య

బాలీవుడ్‌లో తెరకెక్కిన హెయిస్ట్ యాక్షన్ ఫిల్మ్స్‌లో 'ధూమ్'కు విశేష ఆదరణ ఉంది. 2004లో తెరకెక్కిన ఈ చిత్రానికి ఇప్పటికే పలు సీక్వెల్స్ వచ్చాయి. బాక్సాఫీస్ వద్ద అవన్నీ సూపర్ హిట్స్ అందుకున్నాయి. ఈ ఫ్రాంచైజీలోనే త్వరలో 'ధూమ్ 4' పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. చిత్ర నిర్మాణసంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ ఈమేరకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'ధూమ్, పార్ట్ 2, 3'లకు కథను అందించిన ఆదిత్య చోప్రానే 'ధూమ్ 4'కీ వర్క్ చేస్తున్నారని.. ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌కు అనుగుణంగా భారీస్థాయిలో దీనిని సిద్ధం చేసేందుకు నిర్మాతలు ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలాఉండగా, ఈ చిత్రంలో కోలీవుడ్ నటుడు సూర్య కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సినిమాలో ముఖ్యమైన ప్రతి నాయకుడి పాత్రలో సూర్య నటించనున్నారని.. ఈవిషయంపై చిత్రబృందం ఇప్పటికే ఆయన్ని సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రోల్‌లో యాక్ట్ చేసేందుకు ఆయన ఆసక్తి చూపారని టాక్. దీనిపై పలువురు సినీప్రియులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. సూర్య యాక్ట్ చేస్తే మరో స్థాయిలో ఉంటుందని వారు భావిస్తున్నారు. మరి కొంతమంది మాత్రం అధికారిక ప్రకటన కోసం వేచి చూస్తున్నామని అంటున్నారు. నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో యాక్ట్ చేయడం సూర్యకు కొత్త ఏమీ కాదు. ఆయన ఇప్పటికే '24', 'విక్రమ్' చిత్రాల్లో అలాంటి రోల్స్ పోషించారు. 2022లో వచ్చిన 'విక్రమ్' చిత్రంలో రోలెక్స్‌గా కనిపించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. మాదక ద్రవ్యాల ముఠాకు నాయకుడిగా ఆయన నటన అందర్నీ కట్టిపడేసింది. రోలెక్స్ పాత్ర కనిపించేది కేవలం కొన్ని నిమిషాలే అయినప్పటికీ.. సినిమాకే హైలైట్‌గా నిలిచింది.




## వైవిధ్యమైన కథతో గొర్రె పురాణం



వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న నటుడు సుహాస్ (ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గొర్రె పురాణం' బాబీ దర్శకుడు. సెప్టెంబర్ 20న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒక గ్రామంలోని రెండు వర్గాల మధ్య ఒక గొర్రె వల్ల గొడవలు మొదలు కావడం.. దానిపై కేసు పెట్టడం వంటి అంశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. విలక్షణమైన పాత్రలతో తనకంటూ నటుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు హీరో సుహాస్. గత నెల 'ప్రసన్నవదనం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన మంచి విజయాన్ని అందుకున్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. విడుదలకు ఇంకా నాలుగు రోజులే ఉండడంతో ట్రైలర్‌ను వదిలింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. ఒక గొర్రె చేసిన పని వలన రెండు మతాలకు చెందిన ప్రజలు గొడవపడుతున్నట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది. అయితే అసలు గొర్రెకు హిందు, ముస్లింలకు మధ్య గొడవ ఏంటి.. రెండు మతాలకు చెందిన ఆ ఊరి ప్రజలు అసలు గొర్రెను ఎందుకు చంపాలి అనుకుంటారు. సుహాస్ జైలులో ఎందుకు ఉంటాడు. గొర్రెకు సుహాస్‌కు సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా సినిమా చూడాల్సిందే.

## వివాహ బంధంలోకి సిద్ధార్థ్, అదితిరావు





నటుడు సిద్ధార్థ్ , నటి అదితిరావు హైదరీ తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో వనపర్తిలోని దేవాలయంలో వీరి వివాహం జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. నువ్వే నా సూర్యుడు.. నువ్వే నా చంద్రుడు.. అలాగే నువ్వే నా తారాలోకం. మిసెస్ అండ్ మిస్టర్ అదు సిద్ధు‘ అని అదితి క్యాప్షన్ జత చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. నూతన జంటకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. సిద్ధార్థ్‌తో రిలేషన్ గురించి అదితి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'మహా సముద్రం' షూట్‌లో తమ మధ్య పరిచయం ఏర్పడిరదన్నారు. కొంతకాలానికి అది స్నేహంగా మారిందన్నారు. తనకెంతో ఇష్టమైన ప్రదేశంలో సిద్ధార్థ్ తనకు ప్రపోజ్ చేశాడని చెప్పారు. మా నాన్నమ్మ అంటే నాకెంతో ఇష్టం. హైదరాబాద్‌లో ఆమె ఒక స్కూల్ ప్రారంభించారు. అది నాకెంతో ప్రత్యేకం. నా చిన్ననాటి రోజులు అక్కడే ఎక్కువగా గడిపా. కొన్నేళ్లక్రితం ఆమె కన్నుమూశారు. ఈ విషయం సిద్ధార్థ్‌కు తెలుసు. ఓ రోజు నా వద్దకువచ్చి.. ఆ స్కూల్‌కు తీసుకువెళ్లమని అడిగాడు. మోకాళ్లపై కూర్చొని.. అతను నాకు ప్రపోజ్ చేశాడు. ఆమె ఆశీస్సుల కోసమే తాను అక్కడ ప్రపోజ్ చేసినట్లు చెప్పాడని అదితి చెప్పారు. అయితే సిద్ధార్థ్ గతంలోనే పెళ్లి చేసుకోగా..అతనికిది రెండో వివాహం.



## బ్రేకప్ చెప్పేశా

### నటి మృణాళ్ ఠాకూర్ వెల్లడి

ఈ మధ్యకాలంలో ఇష్టపడిన వ్యక్తితో ప్రేమ, కొంతకాలానికి బ్రేకప్ సినీ సెలబ్రిటీల విషయంలోనూ ఇలాంటివి చూస్తూనే ఉంటాం. తాజాగా 'సీతారామం' ఫేం మృణాల్ ఠాకుర్‌కు కూడా బ్రేకప్ అయిందటు. ఏడు నెలల క్రితం బ్రేకప్ జరిగిన విషయాన్ని తాజాగా రివీల్ చేసింది. ఇటీవల ఆమె ఓ పాడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ తన లవ్ స్టోరీస్ గురించి చెప్పింది. ఒక వ్యక్తి జీవితంలోకి సరైన వ్యక్తి భాగస్వామిగా రావడానికి కాస్త సమయం పడుతుంది. ఈలోపు జీవితంలోకి వచ్చివెళ్లేవాళ్లు చాలామంది ఉంటారు. ఫైనల్‌గా మనకు ఎవరు సూట్ అవుతారనేది మనకే తెలుస్తుంది. ఆ విషయంలో పక్కాగా క్లారిటీ ఉండాలి. నేను గతంలో ఓ వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నా. కానీ నటితో డేటింగ్ అతడికి ఎందుకో ఇష్టం లేదు. పద్ధతి గల కుటుంబం నుంచి వచ్చానని చెప్పాడు. ఆ మాట నాకు నచ్చలేదు. దీంతో బ్రేకప్ చెప్పేసుకున్నాం. ఏడు నెలల క్రితమే నాకు బ్రేకప్ అయింది. అయితే నన్ను చేసుకునేవాడికి లుక్స్ లేకపోయినా పర్లేదు కానీ మంచి మనిషి అయ్యిండాలి' అని మృణాల్ ఠాకుర్ చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో బ్రేకప్స్ జరిగాయి కానీ మరీ బాధ పడిపోయేంతలా ఏం కాలేదని మృణాల్ చెప్పింది. మ్యూచ్‌వల్ అండర్‌స్టాండిరగ్ తోనే విడిపోయామని పేర్కొంది. హిందీ సీరియళ్లతో కెరీర్ ప్రారంభించిన మృణాల్ 'సీతారామం' తెలుగులో బ్లాక్ బస్టర్ ఎంట్రీ ఇచ్చింది. 'హాయ్ నాన్న', 'ఫ్యామిలీస్టార్' తదితర చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం హిందీ చిత్రాలతో బిజీగా ఉంది.



# పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం

- **మాది ఫామ్‌హౌజ్ పాలన కాదు**
- **ప్రజాపాలనోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి**
- **అమరుల స్థూపం వద్ద నివాళి..**
- **పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ**

గడిచిన పదేళ్లు నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలన దిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షర వీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు.

### లేక్ సిటీని ఫ్లడ్ సిటీగా మార్చారు..

లేక్ సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళ లాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు.

### గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళి..

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో  జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..'అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు.
4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.'అని సీఎం పేర్కొన్నారు.



# డబ్బులు చెల్లించేందుకు అనుమతినివ్వండి

## మంత్రి పొంగులేటిని కోరిన జర్నలిస్ట్ లు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ లోని కాకతీయ, ఏకశిల జర్నలిస్ట్ హౌసింగ్ కోపరేటివ్ సొసైటీలకు దివంగత సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2009లో జీఓల ద్వారా కేటాయించిన స్థలాలకు డబ్బు చెల్లించేందుకు అనుమతి ఇస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం వరంగల్ కలెక్టరేట్ గ్రౌండ్ లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అనంతరం మంత్రి పొంగులేటి ఎస్ఎన్ఎన్ క్లబ్ జంక్షన్ ప్రారంభానికి వచ్చినప్పుడు కాకతీయ జర్నలిస్ట్ హౌసింగ్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఎం. రాజేంద్రప్రసాద్ మంత్రి పొంగులేటితో ప్రత్యేక చిట్ చాట్ లో రెండు సొసైటీల స్థలాల విషయాన్ని ప్రస్తావించారు. గత 15 సంవత్సరాలుగా రెండు సొసైటీలు డబ్బు చెల్లింపు అనుమతి పెండింగ్ విషయం, గత అక్టోబర్ 5న అప్పటి రెవెన్యూ మంత్రి, సీఎం కేసీఆర్ సంతకం కోసం రెండు ఫైల్లు ప్రగతి భవన్ కు వెళ్లగా అక్టోబర్ 9న శాసనసభ ఎన్నికల షెడ్యూల్ రావడంతో రెవెన్యూ మంత్రి సంతకం లేకుండా ఫైలు రెవెన్యూ సెక్రెటరీ వద్దకు తిరిగి వచ్చిన విషయాన్ని రాజేంద్రప్రసాద్ మంత్రి పొంగులేటికి కూలంకషంగా వివరించారు. రెవిన్యూ మంత్రిగా మీరు సంతకం పెట్టి మా రెండు సొసైటీలకు డబ్బులు చెల్లించేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా అనుమతి ఇస్తానని స్పష్టంగా చేశారు. ఈ సందర్భంగా ఆయన రెండు సొసైటీల ఫైల్స్ పూర్తి వివరాలు, ప్రస్తుతం ఫైల్ పొజిషన్ అడిగి తెలుసుకున్నారు.

# మానుకోటలో.. వెలసిన అంజన్న

- **బయటపడిన  హనుమాన్ విగ్రహం**
- **చూసేందుకు తరలివస్తున్న జనం**
- **పూజలు చేస్తున్న మహిళలు**




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక మంగలి కాలనీలో హనుమాన్ విగ్రహం వెలిసింది. స్థానికంగా ఉండే మహిళకు కళలో కనిపించగా వెళ్లి వారు ఆ ప్రాంతంలో తవ్వగా అక్కడ హనుమాన్ రాతి విగ్రహం బయటపడింది. దీంతో స్థానిక ప్రజలు, మహిళలు, భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి ఆ విగ్రహానికి పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు కొడుతూ పూజలు చేస్తున్నారు. మంగళవారం ఈ విగ్రహం బయట పడటంతో శుభప్రదంగా మహిళలు, స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో స్వయం భూగా వెలిసిన ఈ హనుమాన్ విగ్రహానికి గుడి నిర్మాణం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం –2024 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా  కమిషనరేట్ పరిపాలన భవనం ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్, డేవిడ్ రాజుతో పాటు, ఆర్ఐలు, ఇన్ స్పెక్టర్లు, ఎస్ఐలు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో నాయిని

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ 54వ డివిజన్ నయీంనగర్ పోచమ్మకుంట (ఈద్గా రోడ్డు ) విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ విరాట్  విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు.